# యువత వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి




**వివరాలు మెయిన్‌లో...**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 05 జులై, 2026 | పేజీలు :08


# దొడ్డి కొమురయ్య ఆశయ సిద్ధికై ఉద్యమిద్దాం






## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి
## ఘనంగా దొడ్డి కొమురయ్య80 వర్ధంతి

**ప్రజాపక్షం/కాజీపేట/హనుమకొండ:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విసునూరు దేశముఖ్ దోపిడీ దౌర్జన్యాలు అఘాయిత్యాలకు వ్యతిరేకంగా నైజాం నవాబు దుర్మార్గాలకు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం ద్వారా మట్టిప్రజల్ని చైతన్యపరిచి సాయుధ పోరుకు సైరన్ ఊదిన సమయంలో 1946 జూలై 4న విసునూరు దొర గుండాలు కడవెండి గ్రామం పై కాల్పులు జరిపిన దానిలో 18 సంవత్సరాల యువకుడు దొడ్డి కొమరయ్య వీరమరణం పొందడం జరిగిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి తెలిపారు. శనివారం మడికొండ చౌరస్తాలో కాజీపేట మండల సిపిఐ కార్యదర్శి మాలోతు శంకర్ అధ్యక్షతన దొడ్డి కొమురయ్య 80 వ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నేదునూరి జ్యోతి,మద్దెల ఎల్లేష్,నేదునూరి రాజమౌళి హాజరై మాట్లాడుతూ ఫ్యూడల్ భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేస్తూ గ్రామ రాజ్యాలను నిర్మిస్తూ భూములు పంచుతూ వెట్టి చాకిరిని నిరసిస్తూ తెలంగాణ సాయుధ పోరాటం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు బత్తిని స దానందం, జిల్లా కార్యవర్గ సభ్యులుమునిగాల బిక్ష పతి, నాయకులు బొట్టు బిక్షపతి, రాసమల్ల దీన, దొమ్మాటి ప్రవీణ్ కుమార్, బరిగెల గురుస్వామి, భానోత్ మ నేమ్మ, ప్రణీత పద్మ, మోడం రాజేందర్, రిల్ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నా రు.

**తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటి తరానికి ఆదర్శం:**

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం, ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెట్టిచాకిరీ, సామాజిక దోపిడీ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన దొడ్డి కొమురయ్య తెలంగాణ ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.తెలంగాణ చరిత్రలో రైతాంగ సాయుధ పోరాటానికి దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం చిరస్థాయిగా నిలిచిపోతుందని, మహనీయుల ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్,జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి ఆర్. సంపూర్ణ, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, దొడ్డి కొమురయ్య ఫౌండేషన్ చైర్మన్ అస్నాల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, బీసీ సంఘం నాయకులు శ్యామ్ యాదవ్, మండల నరసింహారాములు, బోనగిరి రాములు, ప్రకాష్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వర్షాల జోరుతో సాగు సందడి



## రైతుల్లో కొత్త ఆశలు...
## వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు పెరుగుదల

**ప్రజాపక్షం/గూడూరు;**ఇటీవల కురిసిన వర్షాలతో గూడూరు మండలంలోని 41 గ్రామాల్లో ఖరీఫ్ సాగు పనులు ఊపందుకున్నాయి. వర్షాలు అనుకూలంగా కురవడంతో రైతులు పోలాల్లోకి దిగి విత్తనాలు నాటే పనులను వేగవంతం చేశారు.దీంతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ వాతావరణం సందడిగా మారగా రైతుతో పాటు వ్యవసాయ కూలీల్లోనూ కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.ఈఏడాది వర్షపాత పరిస్థితును దృష్టిలో ఉంచుకోని రైతులు ప్రధానంగా పత్తి మిరుప మొక్కజోన్నతో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారిస్తున్నారు.గత ఏడాది అధిక వర్షాల కారణంగా పత్తి పంట తీవ్రంగా దెబ్బతినడంతో పలువురు రైతులు మిరుప సాగు వైపు మొగ్గు చూపారు. అయితే మిరుపకు ఆశించిన దిగుబడి వచ్చినప్పటికి తగిన లాభాలు రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈనేపథ్యంలో తక్కువ పెట్టుబడితో సాగు చేయగలిగే పంటలను ఈసారి ఎంపిక చేసుకుంటున్నట్లు వారు తెలిపారు.మండలంలోని కొల్లాపురం బొద్దుగొండ మచ్చర్ల దామరవంచ అప్పరాజుపల్లి గోవిందాపురం తీగలవేణి రాజన్‌పల్లి బొల్లెపల్లి అయోధ్యపురం గుండెగ రాములుతండ పోనుగోడు భూపతిపేట సీతానాగరం తదితర గ్రామాల్లో పత్తి విత్తనాల నాట్లు విస్తృతంగా కొనసాగుతాన్నాయి. వర్షాలు ఆలాగే కొనసాగితే ఈ ఏడాది పంటలు ఆశాజనకంగా ఉంటాయని రైతులు అభిప్రాయపడుతున్నారు.

గూడూరు మండలంలో కూలీలకు లభిస్తున్న ఉపాధి

వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో గత కొన్ని నెలలుగా ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యవసాయ కూలీలకు ఇప్పుడు పనులు అభిస్తున్నాయి. ముఖ్యంగా పత్తి విత్తనాల నాట్లు కలుపు ఇతర సాగు పనులకు డిమాండ్ పెరిగింది. రోజుకు సుమారు రూ 200 వరకు కూలి అభిస్తోందని కూలీలు చెబుతున్నారు. వర్షాల రాకతో రైతులు సాగు పనులను వేగవంతం చేయడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయి. సకాలంలో మరిన్ని వర్షాలు కురిస్తే ఈ ఖరీఫ్ సీజన్ రైతులకు మంచి ఫలితాలను అందిస్తుందని వ్యవసాయ వర్గాలు ఆశాభావం వ్యక్తం చుస్తున్నాయి.

# మైనింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలి


## ఎఐటియుసిప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్,
## సెంట్రల్ మైనింగ్ ఇన్‌చార్జ్ సారయ్య

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** మైనింగ్ స్టాఫ్ సమస్యల యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసిప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, సెంట్రల్ కమిటీ మైనింగ్ ఇంచార్జ్ సారయ్య డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో మైనింగ్ స్టాఫ్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్ కుమార్, సారయ్య హాజరై మాట్లాడుతూ, మైనింగ్ స్టాఫ్ సిబ్బంది సమస్యలను సుదీర్ఘంగా చర్చించి స్ట్రక్చర్ మీటింగ్ లో చర్చించడం జరుగుతుందని తెలిపారు. మైనింగ్ స్టాఫ్ సమస్యలను యాజమాన్యం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా ఎఐటియుసిగుర్తింపు సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు. సొంతింటి పథకం అమలు పెరిక్స్ పై ఇన్కమ్ టాక్స్, లాంటి అనేక సమస్యలు




పెండింగ్లో ఉన్నాయని, అట్లాగే మైనింగ్ స్టాప్ సమస్యలను పరిష్కరించే దిశగాఎఐటియుసినిత్యం కార్మికుల పక్షాన పోరాడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్, అసిస్టెంట్ సెక్రటరీలు ఆసిఫ్ పాషా,గంగసారపు శ్రీనివాస్, సభకు అధ్యక్షత వహించిన తోట రామచందర్, పిట్ సెక్రటరీలు సదయ్య, వి. రాజేందర్, పి. శ్రీనివాస్, ఎల్. శంకర్, కరీముల్లా, కృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జి. తిరుపతి, జగత్‌రావు, మైనింగ్ స్టాఫ్ నాయకులు రాజ్ మహమ్మద్, సికిందర్ సింగ్, రాజారాం, అన్ని గనుల వర్క్ మెన్ ఇన్స్‌పెక్టర్లు, మైనింగ్ సిబ్బంది సోదరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలి




**వివరాలు మెయిన్‌లో...**

# 6 నుండి గురుకుల ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

ప్రజాపక్షం/రాయపర్తి: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో 2026...27 విద్యా సంవత్సరానికి సంబంధించి మిగిలి ఉన్న ఇంటర్మీడియట్ సీట్ల భర్తీ కొరకు ఈ నెల 6న ఇంటర్ స్పాట్ అడ్మిషన్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని శనివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జిల్లా సమన్వయ కర్త, కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల సరిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు పర్వతగిరి, దుగ్గొండి బాలికల జూనియర్ కళాశాలలో బైపిసి, ఎంపిసి గ్రూపులలో, అలాగే నర్సంపేట బాలుర జూనియర్ కళాశాలలో సిఇసి, హెచ్ఇసి గ్రూపులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కొరకు మండల కేంద్రంలోని గురుకుల కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడుతోందని అన్నారు. 2026 సంవత్సరంలో మార్చి లేదా ఏప్రిల్ నెలలో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే ఈ స్పాట్ కౌన్సిలింగ్‌లో పాల్గొనుటకు అర్హులని అన్నారు. స్పాట్ కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులందరూ తమ విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలని కోరారు.

# హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ అండ్ వెల్ఫేర్ అవేర్‌నెస్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడిగా నవనీత్ నియామకం

ప్రజాపక్షం/హనుమకొండటౌన్:హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ అండ్ వెల్ఫేర్ అవేర్‌నెస్ ఆర్గనైజేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా జినుకల నవనీత్ నియామకం అయ్యారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గొట్టిముక్కల మాధవ చారి నియామక పత్రాన్ని అందజేశారు. మానవ హక్కుల పరిరక్షణ, ప్రజల్లో హక్కులపై అవగాహన కల్పించడం, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు చేరవేయడంలో చురుకుగా పనిచేయాలని సంస్థ సూచించింది.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా విజయ మనోహర్

ప్రజాపక్షం/లింగాలఘణపురం:మండల కేంద్రానికి చెందిన సాదం విజయ మనోహర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గా ఎన్నికయ్యారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి విజయ మనోహర్ ను మండల అధ్యక్షులుగా ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం విజయ మనోహర్ మాట్లాడుతూ, నాపై నమ్మకంతో, ఈ పదవి బాధ్యతను అప్పగించినందుకు, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షురాలు ధనవంతుకి, పార్టీ అధిష్టానానికి , మండల గ్రామ స్థాయి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆయిల్ పామ్ పంటల సాగును ప్రోత్సహించాలి

ప్రజాపక్షం/జనగామ : పంట మార్పిడి విధానాలు, ఆయిల్ ఫామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి సీఎస్ సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2026–27 సంవత్సరానికి 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాలను అవలంబించాలన్నారు. కూరగాయల సాగు వైపు దృష్టి సారించాలని వివరించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులు పాటించేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. యూరియా, డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నీ రైతులకు సరిపడినన్ని అందించాలన్నారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, తదితర వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీసీలో డీపీవో అంబికా సోని, అధికారులు చిన కోట్యా నాయక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు నియోజకవర్గంలోని 24,37,41 డివిజన్‌లో ఆకస్మిక తనిఖీ

మాజీ ఎంఎల్‌సి కొండా మురళి

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)ను విజయవంతం చేయాలని మాజీ ఎంఎల్‌సి కొండా మురళి తెలిపారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 24,37,41 డివిజన్‌లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌సి కొండా మురళి మాట్లాడుతూ ఓటర్ల వివరాల సేకరణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఇంటికి వెళ్ళి గణన నిర్వహించాలని, శాశ్వతంగా నివాసం మారిన వారు, మరణించినవారు, డూప్లికేట్ ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం ధృవీకరించి చర్యలు చేపట్టాలని కొండా మురళి సూచించారు. బూత్ స్థాయి అధికారులు చేపడుతున్న ఇంటింటి సర్వే వివరాలను అడిగి తెలుసుకున్న కొండా మురళి గణన పత్రాలను స్వయంగా ఓటర్లకు అందజేసి పూర్తి సమాచారం నమోదు చేయాలని ఆదేశించారు.



శాశ్వతంగా నివాసం మారినవారు, మరణించినవారు, డూప్లికేట్ ఓటర్ల వివరాలను బిఎల్ఓ యాప్ ద్వారా పరిశీలించి నిబంధనల మేరకు తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. అయితే ఓటర్లు తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని, ఎన్నికల సంఘం అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రజలకు మాజీ ఎంఎల్‌సి కొండా మురళి తెలిపారు. అలాగే వరంగల్ తూర్పుకోటలోని ఇందిరమ్మ ఇండ్లు అర్హులకే వర్తించేలా హౌసింగ్ అధికారులతో మాజీ ఎంఎల్‌సి కొండా మురళి చర్చించారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులకే నామినేటెడ్ పదవులు

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ప్రజాపక్షం/ నర్సంపేట : రేవంత్ సర్కారుకు సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించే సత్తా లేకనే... కాంగ్రెస్ పార్టీ నాయకులకే నామినేటెడ్ పదవులు ఇస్తున్నారని, రైతుల సహకార సంఘాల స్ఫూర్తికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు నామినేటెడ్ పదవులు కేటాయించారని, దీనిపైన రైతుల పక్షాన న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదామని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర సినియర్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ కెసిఆర్ పాలనలో రైతు పండగ ఎలా ఉంటుందో తెలంగాణ రాష్ట్ర, ఉమ్మడి వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గంలో చూపించామని, రైతులకు సకాలంలో యూరియా అందించామని, సంపూర్ణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం, నకిలీ విత్తనాలు బెదడ లేకుండా చేశామని, ఫర్టిలైజర్, యూరియా అందుబాటులో ఉంచామన్నారు. పండించిన పంటలు నిల్వ కొరకు రైతులకు సరిపడా గోదాములు నిర్మించామని, రైతుల సహకారంతో 90 ఫార్మల్ ప్రొడ్యూసింగ్ ఆర్గనేషన్ (ఎఫ్‌పిఒ) కేంద్రాలు ఏర్పాటుచేశామని, 60 కోట్లతో విత్తన తయారీ కేంద్రాలను మంజూరు చేసిన ఎఫ్‌పిఒ సంఘాలకు, సహకార సంఘాలకు, ఐకెపి మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించి లాభాల బాటలో నడిపించామన్నారు. ఈ ప్రభుత్వంలో కేవలం కాంగ్రెస్ నాయకులకు మాత్రమే కొనుగోలు కేంద్రాలను కేటాయించి అక్రమంగా లాభాలను పొందారని విమర్శించారు. నర్సంపేట నియోజకవర్గ రైతులు 13 కి 13 సహకార సంఘాలు, ఆనాటి బిఆర్ఎస్ పాలనలో బలపరిచిన అభ్యర్థులనే రైతులే ఏక పక్షంగా గెలిపించారన్నారు. సహకార సంఘాలు ప్రారంభమైంటువంటి నుండి నేటి వరకు ఈ రాష్ట్రంలో పాలకవర్గాలు ఈ విధంగా ఎక్కడ గెలవలేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకార సంఘాల ఎన్నికలను నిర్వహించే సత్తా లేక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులను కట్టబెట్టారని విమర్శించారు. రైతులతో ఎన్నుకోబడిన సహకార సంఘాలకు ఎన్నికలు పెట్టే దమ్ము లేక తప్పించుకు తిరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ నాన్ అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్, పేరుమీద కాంగ్రెస్ పార్టీ నాయకుల పేరు మీద జీవోలు తీసుకురావడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమన్నారు.

# నెక్కొండ గురుద్వారాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన డిఐజి

ప్రజాపక్షం/నెక్కొండ:వరంగల్ రేంజ్ డిఐజి శుక్రవారం తన తల్లిదండ్రులతో కలిసి నెక్కొండ మండలంలోని అప్పలరావుపేట సమీపంలో ఉన్న చారిత్రాత్మక సిక్కు గురుద్వారాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుద్వారాలో భద్రపరిచి ఉన్న సుమారు 200 సంవత్సరాల నాటి పవిత్ర పురాతన గ్రంథాన్ని భక్తి శ్రద్ధలతో దర్శించుకొని, గురుద్వారా నిర్వాహకులు, సిక్కు సంఘ సభ్యులతో గురుద్వారా చరిత్ర, ఆధ్యాత్మిక విశిష్టత, అలాగే ఆ గ్రంథం ప్రాముఖ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిఐజి పర్యటన సందర్భంగా నెక్కొండ, చెన్నారావుపేటల సిఐ సన్యాయిల శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్‌తో పాటు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# గణపురం మండల కేంద్రంలో కారు బీభత్సం

ప్రజాపక్షం/గణపురం: గణపురం మండల కేంద్రంలో శనివారం ఓ కారు బీభత్సం సృష్టించింది. పరకాల..ములుగు ప్రధాన రహదారిపై ఉన్న యూనియన్ బ్యాంక్ సమీపంలో ఓ కారు మితిమీరిన వేగంతో దూసుకొచ్చి, ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయింది. రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాలను బలంగా ఢీకొట్టిన కారు, అంతటితో ఆగకుండా ఓ ఇంటి ముందు నిలిపి ఉంచిన స్కూటీని ఢీకొంటూ రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారు, స్కూటీ పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి. అయితే ప్రమాదం జరిగిన వెంటనే కారులోని ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోవడంతో డ్రైవర్ పెండ్యాల వెంకటేష్ స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుండి సురక్షితంగా బయటపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని, గాయపడిన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం బోల్తా పడిన కారును పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. డ్రైవర్ మద్యం సేవించి, మితిమీరిన వేగంతో నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# 'పర్యావరణ పరిరక్షణ' భవిష్యత్తు తరాల మనుగడకు అత్యంత అవసరం

ప్రజాపక్షం/లింగాలఘణపురం: పర్యావరణ పరిరక్షణ కు భవిష్యత్ తరాల మనుగడకు అత్యంత అవసరమని నెల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అన్నారు. మండలం లోని నెల్లూరు గ్రామంలోని వన మహోత్సవంలో భాగంగా, మొక్కలు నాటే కార్యక్రమంలో, జామ, కానుగ ,తులసి, తంగేడు, పండ్ల మొక్కలను, వారు నాటారు. అనంతరం నర్సింగరామకృష్ణ మాట్లాడుతూ, మొక్కలు నాటడం వల్ల, పర్యావరణాన్ని రక్షించుకోవచ్చు అని, వారు తెలిపారు. పర్యావరణ రక్షించేందుకు, ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి భవిష్యత్ తరాలకు పునాది లాంటిదని వారు తెలిపారు. ఉప సర్పంచ్, దామెర కావ్య ప్రభాకర్ గ్రామపంచాయతీ కార్యదర్శి, అనిల్ రాజ్ వార్డు మెంబర్స్, వేల్పుల శోభారాణి, గొరిగె సంపత్ వీడీసీ చైర్మన్ బత్తిని అశోక్ కుమార్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు దామెర నాగరాజు, నాయకులు జగ్గం ఆనంద్, కొర్రముల రమేష్, జిగురు ఉపేందర్ కొత్తకొండ, గంగాధర్ కుమ్మరాజుల, నరసింహ దామెర లక్ష్మణ్, ఉపాధి హామీ సిబ్బంది , శ్రీనివాస్, కూలీలు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహణ

ప్రజాపక్షం/కొడకండ్ల: సమాజహితమే ఎంఆర్‌పిఎస్ ఉద్యమ తత్వమని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించి ఆ విజయ ఫలాలను మాదిగ, మాదిగ ఉపకులాలకు అందించి రేపటి తరాల భవిష్యత్తుకు చెరగని చరిత్రను నిర్మించిన ఎంఆర్‌పిఎస్ జెండాను ప్రతి గ్రామంలో ఎగరవేయాలని అందుకోసం జులై 7న ఎంఆర్‌పిఎస్ 32వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కొడకండ్ల మండల ఇంచార్జి బొట్ల మహేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళితరత్న అవార్డు గ్రహీత, సీనియర్ నాయకులు అందె యాకన్న, ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు సోమారపు వెంకన్న మాదిగ, ఎంఆర్‌పిఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు ఏదెల్లి సోమశేఖర్ మాదిగ, సీనియర్ నాయకులు రహమాన్, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు కట్ల ప్రశాంత్ మాదిగ, సోమారపు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో రాజ్యాధికారం కోసం పోరాడుదాం

బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

ప్రజాపక్షం/ వరంగల్ : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అందించిన పోరాట స్ఫూర్తితో బడుగు బలహీనవర్గాల రాజ్యాధికారం కోసం సమైక్యంగా పోరాడాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకట్రాములు ప్రసంగిస్తూ హైదరాబాద్ సంస్థానంలో నిజాం నిరంకుశ రాచరిక పాలనకు వ్యతిరేకంగా సాగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదన్నారు. ప్రపంచ పోరాటాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటానికి ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, నాయకులు పరికిరాల రమేష్, చెలుకల రాజు, చంద్రశేఖర్, ఓదెల రవి, వెంకట్రాజం, తొగరు లక్ష్మీ, ఏనుగ కోమల, కొండ రేణుక, ఈశ్వరమ్మ, రాంబాయి, రజిత, ఉపేంద్రమ్మ, స్వరూప, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

**న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో...**

వరంగల్ పట్టణంలోని ఖిలా వరంగల్ పడమర కోట తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 80 వ సంస్మరణ సందర్భంగా దొడ్డి కొమురయ్య కు చిత్రపటానికి న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు ఘనంగా నివాళులర్పించారు.ఏఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు బైరబోయిన ఐలయ్య, అరుణోదయ నాయకులు నళిగంటి విజయపాల్, ఐఎఫ్‌టియు నగర అధ్యక్ష కార్యదర్శులు ఎ గ్ర జయబాబు,పివైఎల్ జిల్లా అధ్యక్షు లు రంజిత్, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

## దరఖాస్తుల పొడిగింపు

ప్రజాపక్షం/జనగామ టౌన్: ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలలో ఐటీఐ, ఏటీసీ 202627 మొదటి విడత గడువు ప్రవేశానికి గాను దరఖాస్తులు ప్రారంభించడం జరిగిందని ప్రభుత్వ ఐటీఐ ఆలేరు, జనగామ జిల్లా ప్రిన్సిపల్, కన్వీనర్ ఎస్‌వీవీ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. సోలార్ టెక్నీషియన్, ఐటీటీ స్మార్ట్ సిటీ, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్ ఏటీసీ కోర్సులు అందించడం జరుగుతుంద న్నారు. కావున విద్యార్థులు కావాల్సిన ఒరి జినల్ సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాన్నారు. ఇతర వివరాలకు 911 05 23925, 98858 94440 నంబర్లను సంప్రదించాలన్నారు.

## దరఖాస్తుల స్వీకరణ

ప్రజాపక్షం/జనగామ టౌన్: తెలంగాణ క్రైస్తవ మైనార్టీల ఆర్థిక సంస్థ అర్హులైన క్రైస్త వుల నుండి ఇందిరమ్మ మహిళా శక్తి, ఆర్థిక సహాయం, డ్రైవర్ సాధికారత కార్యక్రమా లకు దరఖాస్తులను స్వీకరిస్తోందని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఒక ప్రకటనలో తెలి పారు. కావున ఆసక్తిగల వారు కుట్టు మిషన్, చిన్న తరహా వ్యాపార యూనిట్ల కోసం 21 నుండి 55 ఏళ్ల వయసు గల వారు, అలాగే ఈ బైక్, ఈ స్కూటీ, మోటార్ బైక్ యూనిట్ల కోసం 21 నుండి 50 ఏళ్ల వయసు గలవారు అర్హులన్నారు. దరఖా స్తుకు చివరి తేదీ 18 జులై లోపు సమర్పించా లన్నారు. ఏమైనా సందేహాలుంటే 040 29801130, 040 23391067 నంబ ర్లకు కాల్ చేయాలన్నారు.

## ఎంఆర్‌ఒకు వినతిపత్రం అందజేత

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తెలంగాణ ప్రాంత ఉపా ధ్యాయ సంఘం (టీపీయూఎస్) మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఉపా ధ్యాయుల న్యాయమైన సమస్యలైన పీఆ ర్సీని వెంటనే ప్రకటించాలని పెండింగ్‌లో ఉన్న 6 డీఏల మంజూరు, ఈ కుబేర్ పెండింగ్ బిల్లుల చెల్లింపు, పాత పెన్షన్ అమల వంటి కీలక అంశాలను వెంటనే పరి ష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజే యడం జరిగింది. తపస్ జిల్లా ప్రధాన కార్య దర్శి అంకం సతీష్ కుమార్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాము సదా శివరావు, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## వరదలపై ముందస్తు చర్యలు

ప్రజాపక్షం/గోవిందరావుపేట:వర్షాకాలం లో సంభవించే వరదలను సమర్థంగా ఎదు ర్కొనేందుకు ముందుస్తు చర్యలు చేపట్టి ప్రజ లకు ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగ కుండా అధికారులు అప్రమత్తంగా ఉండా లని ప్రత్యేక అధికారి కృష్ణ ప్రసాద్ సూచిం చారు శనివారం గోవిందరావుపేట రైతు వేది కలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముంపు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతా లకు తరలించడం అత్యవసర సామగ్రిని అందుబాటులో ఉంచడం ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయడం ద్వారా వరదల ప్రభావాన్ని తగ్గించవచ్చు న్నారు ఈ సమావేశంలో తహసీల్దార్ సృజన్ కుమార్ వైద్యాధికారి రాము మండల వ్యవ సాయ అధికారి జితేందర్ రెడ్డి సర్పంచులు కార్యదర్శులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత రెసిడెన్షియల్ పోలీస్ కోచింగ్



ప్రజాపక్షం/ములుగు:తెలంగాణ రాష్ట్రంలో పోలీస్‌శాఖ, ఎస్‌పిఎఫ్, జైళ్ల శాఖ తదితర విభాగాల్లో సుమారు 7వేల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, ములుగు జిల్లా పోలీస్ శాఖ నిరుద్యోగ యువత కోసం ఉచిత రెసిడెన్షి యల్ పోలీసు రిక్రూట్‌మెంట్ కోచింగ్ నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ ఐపిఎస్ పర్యవేక్షణలో నిర్వహించే ఈ శిక్షణలో అనుభజ్ఞులైన అధ్యాపకులు, ఫిజికల్ ట్రైనర్ల ద్వారా అభ్యర్థులకు బోధనతో పాటు శారీరక శిక్షణ అందించనున్నారు. ఉచిత వసతి సౌకర్యం కూడా కల్పించ నున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పేద, గిరిజన, మారు మూల ప్రాంతాల యువతీ, యువకులు ఈ అవ కాశాని వినియోగించుకుని పోలీస్ ఉద్యోగాల సాధనకు సిద్ధం కావాలని ఎస్‌పి సూచించారు. మహిళా అభ్యర్థులు కూడా అధిక సంఖ్యలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పోలీస్‌శా ఖలో చేరాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ సమీప పోలీస్‌స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలి పారు. కోచింగ్ ప్రారంభ తేదీ, వేదికతో పాటు ఇతర వివ రాలను త్వరలో అధికారికంగా వెల్లడిస్తామని పేర్కొన్నారు. కష్టపడి శ్రమించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తెలంగాణ పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎస్‌పి కేకన్ సుధీర్ రామ్ నాథ్ యువతకు సూచించారు.

## నూతన అధ్యక్షుడికి మార్కెట్ కమిటీ చైర్మన్ సన్మానం



ప్రజాపక్షం/తాడ్వాయి:తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మంకిడి నర సింహా స్వామికి మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం వద్ద శని వారం ఘన సన్మానం జరిగింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముది రాజ్, స్థానిక సర్పంచులు నూతన అధ్యక్షుడిని శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా మాజీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్‌ను కూడా నేతలు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మాజీ అధ్యక్షుడు దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ శ్రేణు లను, కార్యకర్తలను కాపాడుకుంటూ, చిన్నపెద్ద అనే తేడా లేకుండా అందరినీ కలుపుకొని సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అయ్యేలా నూతన కమిటీ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహ కార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, తాడ్వాయి మండల సర్పంచులు మొగుళ్లపల్లి రవీందర్, గద్దం నాగ భూషణం, వెంకటేశ్వర్లు, ముక్తి శ్రీనువాస్, తోలెం కృష్ణ, కొర్నబెల్లి సావిత్రి, యాప కళా మోహన్ రావు, వట్టం తిరు పతయ్య ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్ రెడ్డి, మల్లూరు లక్ష్మీ నరసింహా స్వామి, ఆలయ డైరెక్టర్ పల్నాటి సత్యం, యూత్ కాంగ్రెస్ నాయకులు శనిగరపు చిరంజీవి, సింగిల్ విండో డైరెక్టర్: యానాల సిద్ది రెడ్డి, మండల నాయకులు బందారి చంద్రయ్య మహిళా నాయకురాళ్లు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమా నులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త బంద్



ప్రజాపక్షం/ తొర్రూరు : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వ హిస్తున్న బంద్‌కు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజ మాన్యాలు, విద్యార్థులు విజయవంతం చేయాలని ఎస్ఎ ఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి.అమీర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బంధు మహేందర్, పీడీ ఎస్‌యూ డివిజన్ నాయకులు స్టాలిన్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల తొర్రూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యారంగ సమ స్యల పరిష్కారం, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, విద్యార్థులపై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించడం, ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని అరికట్టడం, విద్యా ర్థుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విద్యా హక్కును పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయా లని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడు దల చేయాలని, ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల నియంత్ర ణకు చట్టం తీసుకురావడం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ తొర్రూరు మండల కార్యదర్శి మహేశ్, సందీప్, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం : సిపిఎం

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: మండల వ్యాప్తంగా ప్రభుత్వ విద్యారం గంలో నెలకొన్న అనేక సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొ న్నారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయంలో తహశీ ల్దార్ శ్రీనివాస్‌కి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో మండల వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాట సు ధాకర్, యాకయ్య, రజిత, భిక్షపతి, రవి, లింగమూర్తి, యాదగిరి, నరసింహం, కనకయ్య, రామస్వామి, రాజు, సుజాతపాల్గొన్నారు.

## జనగామ విద్యార్థులకు ఆర్యవైశ్య మహాసభ స్కాలర్‌షిప్‌లు

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆర్య వైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కాలర్‌షిప్‌ల ప్రధాన కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఆరుగు విద్యార్థులు ఎంపికయ్యారు. మాజీ సీఎం కొణిజేటి రోశయ్య 93వ జయంతి సందర్భంగా ఒక్కొక్కరికి రూ.5వేల చెక్కు, శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్య క్షుడు డా. గంగిశెట్టి ప్రమోద్ కుమార్ రాష్ట్ర నాయకత్వానికి కృత జ్ఞతలు తెలిపారు.

## మండల అధ్యక్షుల పదవి కోసం ఆశావాహుల ఎదురుచూపు

ప్రజాపక్షం/గోవిందరావుపేట:గోవిందరావుపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుల ఆశావాహుల జాబితాలో గోవిందరావుపేట ఎక్స్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మోహన్ రాథోడ్ ఎదురు చూస్తున్నారూ బిఆర్ఎస్ పార్టీ తరపున అన్ని గ్రామాల్లో మంచి పట్టు ఉన్న నాయ కుడిగా ప్రతి కార్యకర్తతో మంచి సంబంధాలు కలిగిన వ్యక్తిగా నాయకుడిగా మోహన్ రాథోడ్‌కి మంచి గుర్తింపు ఉంది అలాగే మండలంలోని గ్రామాల్లో ఉన్న సమస్యలపై మంచి అవగాహన కలిగి ఉన్న నాయకుడు గా గుర్తింపు ఉంది రైతుల కోసం పోరాటం చేయడంలో మంచి గుర్తింపు కూడా ఉండడం అలాగే చదువుకున్న యువకుడు కావడం యువతరాన్ని తన వైపు తిప్పుకోగల నైపుణ్యం ఉన్నది బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో బిఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా చేసిన అను భవం కూడా తోడైనందున ఈ సారి మండల అధ్యక్ష పదవికి పోటీలో ఉంటాడని కార్యకర్తలు అనుకుంటున్నారు.

## యూరియా,విత్తనాల పంపిణీలో రైతులకు ఇబ్బంది కలగొద్దు

మరిపెడ ఎడి మురళి ని కలిసి అభినందించిన ఆత్మ చైర్మన్ నల్లు

ప్రజాపక్షం/మరిపెడ:మరిపెడ డివిజన్ వ్యవసాయ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మురళిని ఆత్మ కమిటి చైర్మన్ నల్లు సుధకర్ రెడ్డి శనివారం మర్యదపూర్వకంగా కలసి శాలువతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా సుధ కర్ రెడ్డి మాట్లడుతూ,యూరియా,విత్తనాల పంపిణీలో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడలనీ,పంట మార్పిడిపై,ఉద్యనవన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలనీ కోరారు.

# మాజీ మంత్రి దయాకర్‌రావు సేవలు మరువలేనివి

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/తొర్రూరు : పాలకుర్తి నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేసిన సేవలు మరువలేనివని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు అన్నారు. శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మ దినం సందర్భంగా మండలంలోని పలు గ్రామాలతో పాటు పట్టణంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో కంటి పరీక్షలు, చీకటాయపాలెం గ్రామంలో అన్నదానం, తొర్రూరు మున్సిపాలిటీలోని అన్నారం రోడ్డులో అల్పాహారం, పలు చోట్ల మహా అన్నదాన కార్య క్రమాలు నిర్వహించారు. ప్రజలే తన కుటుంబంగా భావించి ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలిచి కంటికి రెప్పలా కాపా డుకునే గొప్ప నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు అని అన్నారు. రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పసు మర్తి సీతారాములు, మంగళపల్లి శ్రీనివాస్, తూర్పాటి చిన్న అంజయ్య, ఈదురు ఐలయ్య, ఎన్నమనేని శ్రీనివాస్, నలమాస ప్రమోద్, బిందు శ్రీనివాస్, అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, కుర్ర శ్రీనివాస్‌గౌడ్, కాలునాయక్, పేర్ల జంపన్న, తూర్పాటి రవి, చకిలేల మణిరాజ్, రాయిశెట్టి వెంకన్న, మేరుగు ప్రకాశ్, ముద్దం వీరారెడ్డి, రాయిశెట్టి యాకేందర్ మానస,శీలం లింగన్న, కడెం యాకయ్య, బాలునాయక్, పలు గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ-ప్రైమరీ పోస్టుల తాత్కాలిక మెరిట్ జాబితా విడుదల

**ప్రజాపక్షం/గూడూరు;**గూడూరు మండలంలోని ప్రభుత్వ ప్రీప్రైమరీ విభాగానికి మంజూరైన ఐదు పాఠశాలల్లో ఇన్‌స్ట్రక్టర్లు ఆయా పోస్టుల భర్తీకి సంబంధించిన తాత్కాలిక మెరిట్ జాబితాను మండల విద్యాశాఖ కార్యాలయం(ఎంఈవో కార్యాలయం)లో ప్రదర్శించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఆడెపు సుజాత తెలిపారు. ఈ నియామకాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తాత్కాలిక మెరిట్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని వివరాల్లో ఏవైనా పొరపాట్లు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే సంబంధిత ఆధార ధ్రువపత్రాలతో కలిసి ఈ నెల 6 వ తేదీ(సోమవారం) సాయంత్రం 5 గంటలలోపు గూడూరు మండల విద్యాశాఖ అధికారికి లిఖితపూర్వంగా సమర్పించాలని ఆమె సూచించారు.నిర్దేశించిన గడువు తర్వాత అందే అభ్యంతరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. అందువల్ల సంబంధిత అభ్యర్థులందరూ గడువులోపే తమ అభ్యంతరాలను సమర్పించి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అందిన అన్ని అభ్యంతరాలను ప్రభుత్వ నిబంధనల మేరకు సమగ్రంగా పరిశీలించిన అనంతరం తుది మెరిట్ జాబితాను జిల్లా విద్యాశాఖ అధికారి విడుదల చేస్తారని మండల విద్యాశాఖ అధికారి వెల్లడించారు.

# ఓటరు నమోదుపై ఇంటింటా అవగాహన

**ప్రజాపక్షం/గూడూరు;**ఓటరు నమోదు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 22 వ పోలింగ్ బూత్ పరిధిలో ఇంటింటి వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు.ఈసందర్భంగా గూడూరు డిప్యూటి తహసీల్దార్ కోమల మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారత పౌరుడు ఓటరుగా నమోదు చుసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక బాధ్యత అని తెలిపారు.ఓటరు జాబితా పేర్లు లేని వారు వెంటనే నమోదు చుసుకోవాలని అలాగే వివరాల్లో మార్పులు చేర్పులు లొలగింపులు అవసరమైన వారు నిర్ణీత గడువులోగా దకఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

# నూతన ఎంపిడిఒగా రామకృష్ణ

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**మండలంలోని నూతన ఎం ఎంపిడిఒగా శనివారం అయితే రామకృష్ణ పదవి బాధ్యతలు చేపట్టారు. భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని ఎంపిఒ గా చేస్తుండగా రామకృష్ణ సేవలు ప్రభుత్వ అధికారులు గుర్తించి ప్రమోషన్ పై కన్నాయిగూడెం మండల ఎంపీడీవో గా బాధ్యతలు అప్పగించారు. చేసిన ఈ సందర్భంగా అయితే ఎంపిడిఒ రామకృష్ణ కు (ఎఫ్ఎసి) ఎంపిఒ దామోదర్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని 11. గ్రామ పంచాయతీల పంచాయితీ కార్యదర్శులు ఎంపిడిఒకార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వే పూర్తయిన భూముల నివేదికలు అందజేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** సర్వే పూర్తయిన బల్క్ భూముల నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఒసి కార్యాలయంలో బల్క్ భూములు, సర్వే, సాదా బైనామా, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై భూపాలపల్లి నియోజకవర్గ రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పూర్తయిన బల్క్ భూములపై నివేదికలు అందజేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సర్వే పూర్తయిన భూములకు సంబంధించిన పూర్తి నివేదికలను సిద్ధం చేసి తనకు సమర్పించాలని సూచించారు. ఈ నివేదికలను తదుపరి చర్యల కోసం ప్రభుత్వానికి పంపించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారంలో అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఇంటింటికీ 98 శాతం ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. అలాగే, దీనికి సంబంధించిన ఆన్‌లైన్ ప్రక్రియ కూడా 9 శాతం పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను కూడా అంతే వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, భూపాలపల్లి డివిజన్ మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలి






**ప్రజాపక్షం/గార్ల :**తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని సిపిఐ రాష్ట సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ అన్నారు. దొడ్డి కొమురయ్య 81వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవణంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కట్టెబోయిన శ్రీనివాస్,సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మండల నాయకులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని, ఆయన చూపిన బాటలో పోరాటాలు కొనసాగించాలని తెలిపారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రాణత్యాగం చేసిన మాహనీయుడని అన్నారు. దొడ్డి కొమురయ్య జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోని సమాజభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రయంలో మేదరమెట్ల గిరిప్రసాద్,భూక్య హరి నాయక్, అన్నం శ్రీనివాస్, మాగం లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

**పాలకుర్తి:**తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి



కొమురయ్య 80వ వర్థంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో జీఎంపీఎస్, యాదవ సంఘం, సీపీఎం, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, శ్రీనివాస్, యాకయ్య, సోమన్న, యుగంధర్, యాకయ్య, లింగయ్య, మల్లయ్య, మల్లేష్, ధనుష్, సీపీఎం నాయకులు సోమన్న, నాగయ్య, సోమసత్యం, అశోక్ బాబు, కుమార్, ఉప్పలయ్య, వెంకన్న, రమేష్, సారయ్య, సోమయ్య, ఎల్లయ్య,నర్సమ్మ, ఉప్పలయ్య, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు సాంబయ్య, సారయ్య, కళింగరాజు, కార్తీక్ రాజు, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

**దేవరుప్పుల:**కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 80వ వర్థంతి సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కడవెండిలో సీపీఐ నాయకులు జెండా ఆవిష్కరణ చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చారిత్రాత్మకమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల ఐక్యతతోనే విజయవంతం అయిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, చొప్పరి సోమయ్య, బిల్లా తిరుపతిరెడ్డి, యాకూబ్, శ్రీశైలం, ఐలయ్య, బెజగం ఎల్లయ్య, ఎడ్ల సోమ నారాయణ, బాషపాక సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి వేడుకలు

## దొడ్డి కొమురయ్య త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు చీర అశోక్

**ప్రజాపక్షం/గూడూరు;**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా గూడూరు మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటి అధ్యక్షుడు గుండె కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు చీర అశోక్ సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ ఉపేందర్ నూనవత్ రమేష్ నాయక్ చీర బిక్షపతి వీరన్న కుమార్ మాజీ ఎంపిపి వెంకన్న తదితరులు ముఖ్యఅతిథిగా పాల్గోని ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలు వేసి ఘననివాళులర్పించారు. పలువురు ప్రజాప్రతినిధులు కురుమ సంఘం నాయకలు సామాజిక కార్య



కర్తలు యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గోని దొడ్డి కొమురయ్య సేవలను స్మరించుకుంటూ ఆయన విగ్రహానికి పూలయాలలు వేసి నివాళులర్పించారు.యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో కన్నబోయిన వెంకన్న మండల కొమురయ్య మంగ చేరాలు కండే బీరయ్య దూడ మల్లయ్య మండల సుధాకర్ యాకయ్య కోరే కుమారస్వామి దయ్యల అనిల్ పోతా రాజు రవి తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలను పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారులు

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మండలకేంద్రంలో ఇంజనీరింగ్ అధికారులు శనివారం గుడిసెలను పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈశ్వరయ్య,జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకిలాల్,డిప్యూటి ఎగ్జిక్యూటివ ఇంజనీర్ శ్రీకాంత్ గ్రామంలోని గృహ రహితులు,గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అధికారులతో కలిసి పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ హసీనా బానో మాట్లాడుతూ గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల వివరాలు అధికారులకు తెలిపి అర్హులైన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజ,వార్డు సభ్యులు స్వామి,చంద్రవేఖర్,రాములు,మహ్మద్ పాల్గొన్నారు.

# హేమచలంలో కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/మంగపేట:**మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీ హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామిచెంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్లను మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో దర్శించుకున్న మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా వారిని స్వామి వారి శేషవస్త్రం అందజేసి పూజ కార్యక్రమం చేసిన దేవస్థాన ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ అనంతరం నూతనంగా అధ్యక్షులు గా బాధ్యత తీసుకున్న చెట్టుపల్లి వెంకటేశ్వర్లు కి పార్టీ శ్రేణులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎర్రంగారి సురేష్, తోట రమేష్, పచ్చా శేషగిరి రావు, అయ్యోరి యాణయ్య, పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, నేలపట్ల చంద్రారెడ్డి, బడిశా ఆదినారాయణ, బసరికాని హరికృష్ణ, బోడ బొర్రయ్య హరికృష్ణ పాల్గొన్నారు.

# భారీ వర్షాల కురిసే అవకాశం.. జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలం ప్రజలకు పోలీసు వారి యొక్క సూచనలు ప్రస్తుతం రానున్న 3 రోజులు భారీ వర్షం నమోదయ అవకాశాల ఉన్నాయి. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్ఐ టీవీఆర్ సూరి కోరారు. ముఖ్యంగా తడిచిన కరెంటు స్తంభాలను ముట్టుకోవద్దు శిధిలావస్థలో ఉన్న భవనాలలో నివాసించరాదు. అత్యవసర పరిస్థితులలో తప్ప బయటికి రావొద్దు .వాగులు, కాలువలు నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న చోట దాటరాదు ఉరుములు మెరుపులు వర్షం కురిసే టప్పుడు చెట్ల వద్దా పొలాల వద్దా ఎట్టి పరిస్థితులల్లో ఉండకూడదు. వర్షాకాలం వాహనాలను వేగంగా తోలడం వలన జారి పోయే ప్రమాదం ఉంది. కాబట్టి అవసరానికి మించి వేగం సరైంది కాదని పై చెప్పిన జాగ్రత్తలు ప్రజలందరూ పాటించి పోలీస్ శాఖ కు సహకరించాలని ఎస్ఐ టీవీఆర్ సూరి మండల ప్రజలను కోరారు.

# కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనఖీ చేసిన జిల్లా అదనపు ఎస్‌పి



**ప్రజాపక్షం/కాళే-శ్వరం:** పోలీస్ సేవలను మరింత మెరుగుపర్చే దిశగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌ను శనివారం జిల్లా అదనపు ఎస్పీ నరేశ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సంధర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులు,పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి,సిసి కెమెరాల పనితీరు,పరిసరాల పరిశుభ్రతనుఅదనపు ఎస్‌పి పరిశీలించారు.కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించి,నేరాల నియంత్రణలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని,ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించేలా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సిఐ వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస చారికి నివాళి

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** బిఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి పట్టణ మాజీ అద్యక్షులు శ్రీనివాస చారి ఈ రోజు ఉదయం స్వర్గస్తులయ్యారు. ఈ విషాద వార్త తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వెంటనే సంగారెడ్డి పట్టణంలోని 36వ వార్డు సాయి బాబా కామన్ పాత ఇంటి వద్దకుచేరుకుని శ్రీనివాసచారి పార్థదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం దుఃఖ సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామార్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ దైర్యం చేప్పారు. ఈ సందర్భంగ శ్రీనివాసచార పార్టీ అభివృద్దికి ప్రజా సేవకు చేసిన కృషి ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్మరించుకున్నారు. పార్టీ పట్ల అయన చూపిన అంకితబావం నిబద్దత కార్యకర్తలతో ఆయనకు ఉన్న అనుభందం చిర స్మరణీయమని పేర్కొన్నారు. ఆయన మరణం బీఆర్ఎస్ పార్టీకి సంగారెడ్డి పట్టణానికి లోటని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడిసి చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్‌రెడ్డి మాజీ గ్రంథాలయ చైర్మన్ నరహరి రెడ్డి మాజీ కౌన్సిలర్, పార్టీ నాయకులు కార్యకర్తలుపాల్గొనిశ్రీనివాస్ చారికి నివాళులర్పించారు.

## స్వామి వివేకనంద 124 వర్ధంతి

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** స్వామి వివేకనంద 124 వర్దంతి సందర్బంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బిసి సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా నాయకులు స్వామి వివేకనందుని విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నిర్వాహక అద్యక్షుడు ప్రభు గౌడు, ప్రదాన కార్యదర్శి పార్వతి కృష్ణ , జిల్లా అద్యక్షులు పట్లోళ్ల మల్లిఖార్జున పాటిల్ ఉపాద్యక్షుడు శ్రీదర్ మహేంద్ర కోశాదికారి కె.సుదాకర్ గౌడ్ సలహాదారులు కరణ్ జిత్ సింగ్ కార్యదర్శి శ్రీనివాస్ వ్యవసాయ శాఖ అధికారి శ్రీ వైద్యనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## సువర్ణభూమి, శబరి మల మహాపాద యాత్ర

**ప్రజాపక్షం/హత్నూర :** భావి తరాల మానవ మనుగడకు పర్యావరణం బాగుండానే సంకల్పంతో గత 16 సంవత్సరాలుగా సువర్ణభూమి ,శబరి మల, మహాపాద యాత్ర ట్రస్టు ఆద్వర్యంలో అయ్యప్ప భక్తులు శబరి మలకు (కాలినడకన) పాద యాత్ర గా వెళ్లడం అనవాయితీగా కొనసాగుతుంది. ఈ సంవత్సరం మొదటి సారిగా జూన్ 25 బాన్సు వాడ నుండి తిరుమల సైకిల యాత్ర ప్రారంభం అయింది. కాగ సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ గ్రామానికి చెందిన రాగి బొగుడ సంజీవ రెడ్డి గురుస్వామి జూన్ 27 వ తేదిన పటాన్చేరు వద్ద బాన్సువాడ బృందంతో కలిసి వెళ్లారు. ఈ సందర్బంగా సంజీవరెడ్డి గురు స్వామి మాట్లాడుతూ రోజు ఉదయం 40 కిలోమీటర్లు సాయంత్రం 45 కిలోమీటర్లు దూరం సైకిల్ యాత్ర చేసి శనివారం రోజు తిరుమల చేరుకున్నాట్లు తెలిపారు. అందులో 7 సార్లు నాస్తీపూర్ నుంచి శబరి మలకు పాదయాత్రలో వెళ్లినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని నిత్యజీవితంలో నడక సైకిల్ వాడుకోవలని ఆయన తెలిపారు.

# ఈత చెట్లను కూల్చివేస్తే నాన్ బెయిలబుల్ కేసులు

### గులాం ముస్తఫా ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సాపూర్



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాజీపేట గ్రామంలో వడ్ల నవీన్ చారి అనుమతులు లేకుండా తన పొలం గట్టు వెంబడి ఉన్న ఈత చెట్లను జెసిబి సహాయం తో తీసివేంచాడు. అందుకు గాను రాజీపేట గౌడ సంఘం వారు సంబంధిత ఎక్సైజ్ శాఖ వారికి దరఖాస్తు ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్త చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ గులాం ముస్తఫా మాట్లాడుతూ, గౌడ గీత కార్మికులకు ఈత చెట్లే జీవనాధారంగా బతుకుతున్నారని, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అనుమతులు లేకుండా ఈత చెట్టును కూల్చివేస్తే కేసులు చేస్తామని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా ఈత చెట్లను కూల్చివేస్తే ఎక్సైజ్ శాఖ చట్ట ప్రకారం (1968) కేసులు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఎక్కడైనా అనుమతులు లేకుండా చెట్లను కూల్చివేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సతీష్ స్పై రాఘవేంద్రరావు వారి సిబ్బంది ఉన్నారు.

# పిఆర్సి ఫిట్మెంట్‌ను ఉపాధ్యాయులకు వెంటనే చెల్లించాలి

### తహసీల్దార్‌కు మెమోరండం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఉపాధ్యాయులకు న్యాయపరంగా చెల్లించవలసిన డిఎలు, పిఆర్సి, ఫిట్మెంట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం తహసిల్దార్ కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయంగా ఇవ్వాల్సిన 6 డిఏలు, పిఆర్సి ఫిట్మెంట్, చెల్లించి,హెల్త్ కార్డ్స్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ హెల్త్ కార్డ్స్ కు ఎలాంటి విధివిధానాలు ప్రకటించకుండానే ఉద్యోగ ఉపాధ్యాయుల జీతాల నుండి కోత విధించడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు, జిల్లా బాధ్యులు ప్రసాద్ రెడ్డి, తులసిరామ్, ప్రవీణ్ కుమార్, టి.నర్సింలు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, చంద్రశేఖర్ గౌడ్, లక్ష్మీనారాయణ, విశ్వనాథం, మనోజ్, రమేష్, ప్రభాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### మండల విద్యాధికారి లక్ష్మణ్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మండలం పరిధిలో గల చేవెళ్ల గ్రామానికి చెందిన సుమారు 35 మంది విద్యార్థులను ప్రైవేట్ పాఠశాల నుండి శనివారం గ్రామ సర్పంచ్ మచ్చందర్ విద్యాధికారి లక్ష్మణ్ గ్రామ పెద్దల సహాయంతో చేవెళ్ల యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. వారు మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన డిజిటల్ తరగతులు విద్యార్థులకు దుస్తులు మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం అందిస్తుందని ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అనే నినాదంతో పిల్లలను చేర్పించినట్లు తెలిపారు. చేవెళ్ల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని డిప్యూటేషన్ పై వేరే పాఠశాలకు పంపిన ఉపాధ్యాయుని మా పాఠశాలకి నియమించాలని గ్రామ సర్పంచ్ మచ్చేందర్ గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి యధావిధిగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజాహితం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్





**ప్రజాపక్షం/గజ్వేల్:** పేదల హితం కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ స్పష్టం చేశారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టి ప్రజా రంజక పాలన కొనసాగిస్తుండగా, ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి హామీని అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దివాలా తీయించినప్పటికీ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కొనసాగిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని తెలిపారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని, ప్రజల సొత్తును దోచుకున్న దరిద్రులు వారని నిలదీశారు. అలాగే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ రెండు లక్షల పంట రుణమాఫీ చేయగా, రైతులను ఆర్థికంగా తీర్చిదిద్దే క్రమంలో రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తూ ప్రతియేటా రూ 12 వేలు, సన్నధాన్యానికి 500 బోనస్ అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతోపాటు ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. గత కెసిఆర్ ప్రభుత్వ చర్యలకు భిన్నంగా ఒకటో తేదీనే ప్రభుత్వ సిబ్బందికి వేతనాలు అందిస్తుండగా, నేటి నుండి కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సైతం ఒకటో తేదీనే వేతనాలు ఖాతాలలో జమ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కింది స్థాయి నుండి వచ్చిన మట్టిబిడ్డ సీఎం రేవంత్ రెడ్డికి పేద ప్రజల కష్టాలు తెలుసని అందుకే గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ 500 కే వంట గ్యాస్ సిలిండర్, రూ 5 లక్షల వ్యయంతో పేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం తదితర అమలు చేస్తూ పేదల మన్ననలు పొందుతున్నట్లు తెలిపారు. అయితే ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని వివరించారు.

## సర్ ప్రక్రియలో వేగం పెంచాలి

### తహసీల్దార్ శ్రీనివాస్

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ఎస్ఐఆర్ సర్వే ప్రక్రియలో వేగం పెంచాలని, పగడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని తహసిల్దార్ శ్రీనివాస్ సూచించారు. నిజాంపేట మండలం నందగోకుల్, నస్కల్, రాంపూర్ గ్రామాల్లో శనివారం కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియ వేగం పెంచి, ఎన్నికల అధికారులు ఇచ్చిన గడువ లోపల ప్రక్రియను ముగించాలన్నారు. తప్పులు లేకుండా ఇంటింటికి వెళ్లి వివరాలను సేకరించాలన్నారు. బిఎల్వో అంతం జ్యోతి, బిఎల్ఏ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సి ; డిఎల విడుదల కోసం తపస్ నిరసన

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** విద్యారంగ సమస్యలను పరిష్కరించడంతో పాటు ఉద్యోగులకు రావలసిన పిఆర్సిని వెంటనే ప్రకటించాలని డిఏలను విడుదల చేయాలని నేడు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసినట్లు మండల శాఖ అధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడానికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమస్యలపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ ప్రధాన కార్యదర్శి నరేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు సాగరిక, మన్మథ, సుకన్య, ఉమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ టివిఎస్ ఎక్సెల్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంగా బస్టాండ్ ఆవరణలో శనివారం రోజున సాయంత్రం కమాన్ రోడ్ నుంచి చల్మేడ గ్రామానికి చెందిన బొమ్మన మల్లేశం అనే వ్యక్తి తన టీవీఎస్ ఎక్సెల్ పై రోడ్డు దాటుతుండగా అతివేగంగా వస్తున్న టిజీ 15 టి 2444 ఇసుక లారీ ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో మల్లేశం కు తలపై బలమైన గాయాలయ్యాయి. అతని చెవిలో నుంచి తీవ్ర రక్తస్రావం జరిగింది. టీవీఎస్ ఎక్సెల్ బండి తునాతునకలైంది. చుట్టుపక్కల వారు చూసి అతని లేపి చూడగా బొమ్మన మల్లేశం గా గుర్తించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి పై అందరూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అనంతరం అంబులెన్స్ లో రామయంపేట ఆస్పత్రికి తరలించారు.

## ప్రసాద్ టస్టు ఆధ్వర్యంలో ఉచిత వాటర్‌ప్లాంటు ఏర్పాటు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం చండి గ్రామంలో ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంటను శనివారం గ్రామ సర్పంచ్ ప్రవీన్ గౌడ్‌తో కలసి ట్రస్టు ఛైర్మన్ శివకుమార్‌గౌడ్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థులు వాటర్‌ప్లాంటును సద్వినియోగం చేసుకోవాలని, తమ ట్రస్టు ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ట్రస్టు ఛైర్మన్ శివకుమార్‌గౌడ్‌ను గ్రామస్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సౌజన్యనరేష్, గ్రామస్తులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలి తహసీల్దార్‌కు వినితి పాత్రం




**ప్రజాపక్షం/రేగోడు:** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టిపియూఎస్ ఉపాధ్యాయుల యూనియన్ అధ్యర్యంలో శనివారం రేగోడ్ తాసిల్దార్ దత్తారెడ్డికి వినితి పత్రం అందజేశారు పెండింగ్ డిఇలను విడుదల చేయాలని పిఆర్సి ప్రకటించాలని సిపిఎస్ విధానం రద్దు చేయాలని 370 జీవో న్యాయం చేయాలని వినతిప్రతంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిపి యు ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అంబదాస్ మాజీ అధ్యక్షులు విట్టల్ ఉపాధ్యాయులు ఉన్నారు

# తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి











**ప్రజాపక్షం/సంగారెడ్డి :** తెలంగాణ రైతాంగ సాయుధ తెలంగాణా సాయుధ పోరాట తొలి అమరుడు " దొడ్డి కొమురయ్య" 80వ వర్దంతని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూల మాల వేసి విప్లవ పోరాటాల పితామహునికి ఘనంగా ఫోరమ్ బెటర్ సంగారెడ్డి అద్యక్షులు శ్రీదర్ మహేంద్ర నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు సజ్జన్ ఖాన్ ప్రదాన కార్యదర్శి అమిదపురం ,మహేష్ కుమార్ ,సహ కార్యదర్శి గడ్డం పాండురంగం కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జీ మహేష్‌యాదవ్ ,ఫోరమ్ సభ్యులు శంకరి శ్రీకాంత్ రెడ్డి అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు కొమరయయ వర్దంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డి పల్లి చౌరస్తాలో ఉన్న దొడ్డి కొమరయ్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య తెలంగాణ రైతాంగ ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహానీయుడని ,ఆయన త్యాగం దైర్య సాహసాలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సమాజంలో సమానత్వం సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాట స్పూర్తిని ప్రతి ఒక్కరూ స్పూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడినతరగతుల సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, వివిద కుల సంఘాల నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్య కు ఘనంగా నివాళులర్పించారు.

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం ఉరుసుగుట్టలని సిపిఎం జిల్లా కార్యాలయం రామా సురేందర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి సిపిఎం నాయకుడు రామ్ సందీప్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు సింగారపు బాబు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరి నిర్మూలన కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. ఆయన త్యాగంతో నైజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం సాయుధ పోరాటంగా రూపాంతరం చెందిందని ఎందరో ఉద్యమకారులకు స్పూర్తినిచ్చిందని అన్నారు. విసునూరు దేశ్‌ముఖ్ గుండాల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదిరించి, తుపాకి తుటాలను లెక్క చేయకుండా ప్రాణత్యాగం చేసిన కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు వలదాసు దుర్గయ్య, నాయకులు శంకర్, రాజు, రజిత, లావణ్య, సరిత, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నర్సంపేట :** వెట్టి చాకిరి బానిసత్వానికి భూస్వాముల అణిచివేతకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని రగిలించిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి రమేష్ , బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, ఏఐటియూసిమార్కెట్ హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్‌లు అన్నారు. బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా నాయకులు ఇల్లందుల సాంబయ్య ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం ఎదుట దొడ్డి కొమురయ్య 80 వ వర్ధంతి సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అక్కపెల్లిరమేష్, కుమారస్వామి మునీశ్వర్ లు మాట్లాడుతూ హైదరాబాద్ నిజాం సంస్థానంలో రజాకార్లతో కుమ్మక్కైన అగ్రకులాలకు చెందిన దేశ్ ముఖ్‌లు భూస్వాములలో అగ్రగణ్యుడైన దేశ్ ముఖ్ విస్నూర్ రాంచంద్రారెడ్డి ఆగడాలను ఎదురించిన బిసి బిడ్డ దొడ్డి కొమురయ్యను గడీలో దాక్కుని దొంగచాటుగా కాల్చి చంపుతారని తెలిసినా చావుకు ఎదురెల్లిన దొడ్డి కొమురయ్య అమరత్వం వల్లనే తెలంగాణ ప్రాంతంలో భూస్వామ్య జమీందారీ బానిస వ్యవస్థ అంతమైందన్నారు. నేటికీ ప్రశ్నించే తత్వం అన్యాయాలను ఎదిరించే స్వభావాన్ని ద్విగుణీకృతం చేసిందే దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. కాని ఆ దేశ్ ముఖ్ లు, భూస్వామ్య వారసులే తమ రూపాన్ని స్వభావాన్ని మార్చుకుని సంస్కరణలు ఉచితాల పేరుతో తమ అధికారాన్ని మరింత పదిలం చేసుకొంటున్నారనీ, తమ అధికారాన్ని కాపాడుకోవడం కోసమే కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో ప్రజల్ని చీలుస్తున్నారన్నారు. పాలకుల కుట్రలను తిప్పి కొట్టే సాహసాన్ని దొడ్డి కొమురయ్య నుంచి స్పూర్తి పొంది రాబోయే రోజుల్లో రాజ్యాధికారాన్ని సాధించడమే లక్ష్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసిలంతా,ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి హమాలి నాయకులు ఎడ్ల నాగులు, కాజీపేట అనిత, మంద అనిత, గుంటూరు మౌనిక, ముత్యాల పద్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

**న్యూడెమోక్రసీ ఆద్వర్యంలో...**

తెలంగాణ సాయుధ రైతన్న పోరాట తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా కొమురయ్య, అరుణోదయ సాంస్కృతిక సేనాని కామ్రేడ్ నాగన్న చిత్రపటాలకు పూలమాలలు వేసి న్యూడెమోక్రసి ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఏలకంటి రాజేందర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇట్టబోయిన రవి, అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి, జిల్లా సహ కార్యదర్శి గట్టి కృష్ణ, ఐఎఫ్‌టియు డివిజన్ కార్యదర్శి గౌర్రె ప్రదీప్, ఏఐకెఎమ్ఎస్ గుగులోతు భద్రాజి, నాయకులు సలుపాల రమేష్, కొంపెల్లి సాంబయ్య, పనికర రవి, దాసరి శివ, రాజబోయన సాంబయ్య, గొల్లెన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జీవితం ఆదర్శం

**ప్రజాపక్షం/మెదక్ :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 81వ వర్ధంతి సందర్బంగా శనివారం మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యువత దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్దికి కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ అంబదాస్ రాజేశ్వర్, బీసీ సంక్షేమ అధికారులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** తెలంగాణ పోరాట సమరయోధుడు, దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని, మండల కేంద్రంలో కురుమ సంఘం మండల అధ్యక్షులు వట్టిపల్లి సంపత్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ అండాలు, ఎంపీడీవో శివశంకర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్ హాజరై దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. అనంతరం వట్టిపల్లి సంపత్ మాట్లాడుతూ, తెలంగాణ తొలి ఉద్యమకారుడు, దొడ్డి కొమురయ్య, రజాకారులతో పోరాటం చేసి, తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు అయిన దొడ్డి కొమురయ్య ఆశయాలను నెరవేరుస్తామని వారు తెలిపారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ముందుకు సాగుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సేవెల్లి సంపత్, కురుమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బిక్షపతి, మాణిక్యపురం సర్పంచ్ చౌదరపల్లి భాస్కర్, పిఏసిఎస్ చైర్మన్ మల్ల శ్రీశైలం, కురుమ సంఘం నాయకులు, గవ్వల మల్లేశం, దయ్యాల సత్యనారాయణ, కే మెడీ వెంకటేష్ గౌరిగా అనిల్ గణేష్ నకిర్త వీరస్వామి, యూత్ అధ్యక్షులు దయ్యాల గణేష్ బర్ల అనిల్ కర్రె కృష్ణ శివలింగం ప్రభాకర్ రమేష్ నాగరాజు వీరస్వామి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్థంతి సందర్భంగా పట్టణంలోని కళ్లెం కమాన్ వద్ద గల ఆయన విగ్రహానికి జనగామ పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు బాల్దె మల్లేశం కురుమ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ పోరాటానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, వైటిడిఏ మెంబర్ లక్ష్మీనారాయణ నాయక్, రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు సంపత్, జిల్లా అధ్యక్షులు కంచ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వతాలు, కౌన్సిలర్ రాజు, నాయకులు పర్వతాలు, శ్రీశైలం, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మంగపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని రైతన్నలకు ఖరీఫ్ సాగు పెట్టుబడి సాయంను రైతన్నల ఖాతాలోకి విడుదల చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం లో మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ చైర్మన్ తోట రమేష్, అయ్యోరి యాణయ్య, చాద మల్లయ్య, పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, కొంకతి సాంబాశివారావు, బడిశా ఆదినారాయణ, మండవ రామకృష్ణ, కోడం బాలకృష్ణ, ఎంపెల్లి వీరాస్వామి, భగవాన్ రెడ్డి, ఎర్రంగారి సురేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కీలకమైన కన్నెపెల్లి పంప్ హౌస్‌ను నేడు(ఆదివారం) మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కెటిఆర్ పరిశీలించనున్నారు. ఆయనతో బిఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు పాల్గొననున్నారు.

**ప్రజాపక్షం\తొర్రూరు :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ తొర్రూరు మండల కార్యదర్శి బందు మహేందర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద దొడ్డి కొమురయ్య వర్థంతి సందర్భంగా సీపీఐ నాయకులు ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం పాలనలో భూస్వాముల దౌర్జన్యాలు, వెట్టిచాకిరి, అక్రమ వసూళ్లు, సామాన్య ప్రజలపై జరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ రైతాంగ పోరాటాన్ని మరింత ఉధృతం చేసి వేలాది మంది రైతులు, కూలీలను ఉద్యమంలోకి తీసుకువచ్చిందన్నారు. ఆయన త్యాగం ప్రజా విముక్తి కోసం పోరాడే ప్రతీ ఒక్కరికి శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తొర్రూరు మండల కార్యదర్శి గణపురం లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, సూరబోయిన వీరన్న, ఎడమ కుమారస్వామి, రాసాల శ్రీశైలం, కాసాని వెంకన్న, ఎన్.సూరి, బొమ్మనబోయిన సంపత్, యాకయ్య, సముద్రాల రాజు, బానోతు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/హనుమకొండ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం, ధైర్య సాహసాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెట్టిచాకిరీ, సామాజిక దోపిడీ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన దొడ్డి కొమురయ్య తెలంగాణ ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.తెలంగాణ చరిత్రలో రైతాంగ సాయుధ పోరాటానికి దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం చిరస్థాయిగా నిలిచిపోతుందని, మహనీయుల ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు.







# ప్రభుత్వ పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంటు బహుకరణ



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** పేద విద్యార్థులకు స్వచ్ఛమైన తాగు నీరందించేందుకు స్వచ్ఛందంగా న్యూరో డాక్టర్ రమేశ్ తిగుల్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిస్తున్నప్పటికీ స్వచ్ఛమైన తాగు నీరు అందించాలన్నా తపనతో తన వంతుగా మీనరల్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఎక్కవ శాతం పేద విద్యార్థులు చదువుకుంటున్నందున వారు ఆరోగ్యంగా ఉండాలన్నా ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాగా ఒక వైపు వైద్య వృత్తిని కొనసాగిస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ రమేష్‌ను తిగుల్ గ్రామస్థులు అభినంధించారు.

# హాస్టల్ నుండి వచ్చిన విద్యార్థినిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** హాస్టల్ నుండి పారిపోవాలని చూసిన విద్యార్థినిని పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. పూర్తి వివరాలలోకి వెళ్లితే జగదేవ్‌పూర్ మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ రితిక(13) గజ్వేల్ మండలంలోని గుండన్నపల్లి సమీపంలోని తెలంగాణ మైనారిటీ పాఠశాలలో 7వ, తరగతి చదువుతుంది. ఆయితే హాస్టల్‌లో ఉండడం ఇష్టం లేక శుక్రవారం రాత్రి ఒంటి గంటకు ఎవరికి చెప్పకుండా హాస్టల్ నుంచి బయటకు వచ్చింది. ఆ సమయంలో గజ్వేల్ సిఐ తమ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా ఆ విద్యార్థి రాజీవ్ రహదారిపై కనిపించడంతో చేరదీసి విచారించగా వట్టిపల్లి గ్రామానికి చెందినదిగా గుర్తించి జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణారెడ్డికి అప్పగించారు. ఈ క్రమంలో రాత్రి 2 గంటల సమయంలో తల్లిదండ్రుకు సమాచారం అందించి వారికి సురక్షితంగా ఆ విద్యార్థిని అప్పగించారు.

# నెక్కొండ, రెడ్లవాడ, సూరిపల్లి సహకార సంఘాలకు కొత్త పాలకవర్గాలు

## చైర్మన్లుగా బాధ్యతల స్వీకరణ...ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు





**ప్రజాపక్షం/నెక్కొండః** మండలంలోని నెక్కొండ, రెడ్లవాడ, సూరిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు(పిఏసిఎస్) చైర్మన్లు, పాలకవర్గ సభ్యుల ఎంపిక ప్రక్రియ పూర్తయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ విధానంలో నియమించిన కొత్త పాలకవర్గాలు శుక్రవారం, శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించాయి. రెడ్లవాడ సహకార సంఘం చైర్మన్‌గా మాజీ ఎంపిపి ఆవుల చంద్రయ్య కుమారుడు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అదే రోజు సూరిపల్లి సహకార సంఘం చైర్మన్‌గా మాదాటి శ్రీనివాస పదవీ బాధ్యతలు స్వీకరించారు. శనివారం నెక్కొండ సహకార సంఘ చైర్మన్‌గా యువజన నాయకుడు చల్లా శ్రీపాల్‌రెడ్డి నూతన పాలకవర్గ సభ్యులతో కలిసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మూడు సహకార సంఘాల చైర్మన్లు, పాలకవరగ సభ్యులను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలను రైతులకు, ప్రజలకు సమర్థవంతంగా చేరవేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. సహకార సంఘాలకు రైతులకు మరింత చేరువ చేసి, వాటి ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. పార్టీని గ్రామీణ స్థాయిలో మరింత బలపేతం చేయడంతో పాటు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు నిరంతరం శ్రమిస్తామని చెప్పారు. తమపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన నెక్కొండ ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డికి మూడు సహకార సంఘాల చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిఆపరు. అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో, పారదర్శకంగా నిర్వర్తించి సహకార సంఘాల, పార్టీ అభివృద్ధికి, కృషి చేస్తామని వారు వెల్లడించారు.

# లైసెన్సు సర్వేయర్ కుటుంబానికి న్యాయం చేయాలి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందిన లైసెన్సు సర్వేయర్ బంగారయ్య కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సాయం అందించి ఆదుకోవాలని లైసెన్సు సర్వేయర్లు కోరారు. శనివారం వరంగల్ పోచమ్మ మైదాన్ కూడలిలో జిల్లా సంఘం అధ్యక్షుడు దేవునూరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో బంగారయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6500 మంది లైసెన్సు సర్వేయర్లు శిక్షణ పూర్తి చేసిన ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఏడు నెలలుగా సరైన పని లేక కుటుంబాలను పోషించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన బంగారయ్య ఉపాధి లేక అప్పుల బాధతో మనోవేదనకు గురై మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి రూ.5లక్షల ఆర్థికసాయం అందించి, గర్భిణీ భార్యకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. భూముల కొలతల కోసం ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న తమకు ఎకరానికి రూ.50 మాత్రమే చెల్లించడం సరైంది కాదన్నారు. కనీసం నెలకు రూ.30వేల వేతనం, ఉద్యోగ భద్రత, విధి నిర్వహణలో రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా లైసెన్సు సర్వేయర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

# నిస్వార్థ ప్రజా సేవకుడు ఎర్రబెల్లి

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తిః** మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 70వ జన్మదిన వేడుకలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిస్వార్థ ప్రజా సేవకుడని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఏకైక వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మునవత్ నర్సింహానాయక్, మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, పాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రారెడ్డి, మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్‌టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, లేతాకుల రంగారెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, ఐత రాంచందర్, తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, సంకినేని ఎల్లస్వామి, గారే నర్సయ్య, గాదె రవీందర్ రెడ్డి, జాజు నాయక్, మచ్చ సత్యం, చెడుపాక కుమార్, చిలువేరు సాయి, గజవెల్లి ప్రసాద్, పిరని వెంకన్న, పోగులకొండ అశోక్, ఎండి అక్బర్, ముద్రబోయిన సుధాకర్, చందు రాము, చందు సతీష్, ఐత రవి, గారే నరేష్, పిరని రాజు, ఐత జంపి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు ప్రాణదాతగా సత్యసాయి ఆసుపత్రిను కొనిన విజయ్ దేవరకొండ

500 వ గుండె శస్త్ర చికిత్స మైలురాయి

సత్యసాయి సేవలు చిన్నపిల్లల గుండెలకు మరో పునర్జన్మ




**ప్రజాపక్షం/సిద్దిపేట్/కొండపాక :** సత్యసాయి సంజీవని ఆసుపత్రిలో 500వ గుండె శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విజయ్ దేవరకొండ, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, విజయ్ దేవరకొండ పాల్గొన్నారు. ఆసుపత్రి చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, సత్యసాయి సంస్థ దైవసేవకు ప్రతీక అని, ప్రజల సహకారంతో ఈ సేవా కార్యక్రమాలు మరింత విస్తరిస్తున్నాయని తెలిపారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, కార్పొరేట్ స్థాయి వైద్యసేవలను పూర్తిగా ఉచితంగా అందించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, జీవితం డబ్బుతో కాదు దైవ కృపతో వస్తుందని మనిషి శాశ్వతం కాదు. సేవలే శాశ్వతం అని పేర్కొన్నారు. సత్యసాయి సంజీవని ఆస్పత్రి పుట్టుకతో గుండె జబ్బులతో బాధపడే చిన్నారులకు ఉచితంగా ప్రాణదానం చేస్తున్న సేవ దేవాలయం అని కొనియాడారు. సత్యసాయి సంజీవని ఆసుపత్రి పుట్టుకతో గుండె జబ్బులతో బాధపడే చిన్నారులకు ఉచితం గా ప్రాణదానం చేస్తున్న సేవ దేవాలయం అని కొనియాడారు. ఆస్పత్రి సేవల విస్తరణకు ఒక సంవత్సరం జీతాన్ని అందజేస్తున్నట్లు ప్రకటించారు. అంతకుముందు హరీష్‌రావు, విజయ్ దేవరకొండ, చైర్మన్ శ్రీనివాస్ కలిసి చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించి పండ్లు పంపిణీ చేశారు. 500 విజయవంతమైన గుండె శస్త్రచికిత్సల మైలురాయిని చేరుకున్న సత్యసాయి సంజీవని ఆసుపత్రి భవిష్యత్తులో మరింత మందికి ప్రాణదాతగా నిలవాలని అతిథులు ఆకాంక్షించారు.

# నెక్కొండ మండలానికి రూ.1.27 కోట్ల అభివృద్ధి నిధులు

**ప్రజాపక్షం/నెక్కొండః** నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ మండల అభివృద్ధికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1.27 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరయ్యాయని, టిపిసిసి సభ్యులు చంటి రెడ్డి రంజిత్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పన, ప్రభుత్వ భవనాల నిర్మాణం, పెండింగ్ పనుల పూర్తి లక్ష్యంగా ఈ నిధులు వినియోగించనున్నట్లు వెల్లడించారు. మంజూరైన నిధుల్లో వెంకటాపురం గ్రామంలో అంగన్‌వాడీ భవన్ నిర్మాణానికి రూ.12లక్షలు, తోపనపల్లి గ్రామ పంచాయతీ భవనం పెండింగ్ పనులకు రూ.10లక్షలు, పనికర గ్రామ పంచాయతీ భవనం పూర్తి కోసం రూ.15 లక్షలు, గుండ్రపల్లి గ్రామ పంచాయతీ భవనం పనులకు రూ.10లక్షలు కేటాయించారు. అదే విధంగ గొట్లకొండ, పత్తిపాక, నెక్కొండ, మడిపల్లి, అలంకానీపేట, గుంటూరుపల్లి, సాయిరెడ్డిపల్లి, వెంకటాపురం గ్రామాల్లో మహిళా సమాఖ్య(విఓ) భవనాల నిర్మాణానికి ఒక్కో గ్రామానికి రూ.10లక్షల చొప్పున నిధులు మంజూరయ్యారు. ఈ నిధుల మంజూరులో కృషి చేసిన నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డికి నెక్కొండ మండల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల అభివృద్ధికి ఎంఎల్‌ఏ నిరంతరం ప్రత్యేక చొరవ చూపుతున్నారని వారు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల అభివృద్ధికి ఎంఎల్‌ఏ నిరంతరం ప్రత్యేక చొరవ చూపుతున్నారని వారు పేర్కొన్నారు. గ్రామాల అవసరాలకు అనగుణంగా మరిన్ని అభివృద్ధి పనులకు కూడా నిధులు తీసుకురావాలని కోరారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/రాయపర్తిః** కష్టం వస్తే మేమున్నామంటూ బాల్య స్నేహితులు చాటుకున్న మానవత్వం అందరికీ ఆదర్శంగా నిలిచింది. మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన రాపాక రోజా తండ్రి రాపాక ఉప్పల్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న రోజా బాల్య స్నేహితులు (2008....09 విద్యా సంవత్సరం పదవ తరగతి తోటి విద్యార్థులు) వెంటనే స్పందించారు. తమతో పాటు చదువుకున్న స్నేహితురాలి కుటుంబానికి భరోసా కల్పించేందుకు తోటి విద్యార్థులంతా కలిసి ముందుకు వచ్చారు. శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ వంతు సహాయంగా రూ.25వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేణు, అజయ్, సునీల్, నరేష్, మధుకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉన్న కోర్టును బయటుకు తరలించ వద్దు.

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** జూలై 4 . హుస్నాబాద్ పట్టణంలో ఉన్న కోర్టును నూతన కోర్టు భవనం ఏర్పటు పేరుతో పోతారం ( ఎస్ ) గ్రామ శివారుకు తరలించ వద్దంటు భారతరాష్ట్ర సమితి నాయకులు శుక్రవారం ఆర్‌డివోకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ ఆధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ గత 20 ఏళ్ల క్రితం హుస్నాబాద్ పట్టణతో పాటు నియోజకవర్గంలోని అక్కన్నపేట. కొహెడ, బెజ్జంకి హుస్నాబాద్ తో పాటు చిగురుమామిడి మండలాలతో కలిసి ఆందరికి అందుబాటులో ఉండాలని ఆలోచనతో ఏర్పాటు చేశారు. పట్టణ ప్రజలకు అప్పుడే చాల దూరం ఉందని బాధపడెవారు పట్టణ అభివృద్ధిచెందిన అనంతరం రవాణ సౌకర్యం పెరగటంలో నేడు పేద బడుగు బలహీన వర్గాలకు ఆనుకూలంగా ఉందని నేడు కొత్త కోర్టు నిర్మాణం పేరుతో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఆందనంత దూరం ఏర్పాటు చేయాలను కోవడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందుల పడుతారని ఆయన పేర్కోన్నారు. నేడు అందరికీ అందుబాటులో ఉన్న కోర్టు పరిదిలో ఖాళీగా ఉన్న 1.30 గుంటల స్థలం లో రెండు ఆంతస్తులతో ఏర్పాటు చేసుకుంటే సరిపోతుందని ఆన్నారు. పట్టణ ప్రజలకు ఆందుబాటులో ఉన్న కోర్టును తరలించడం మానుకుని యధాస్థానంలో ఏర్పటుకు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు సూరం పెల్లి పర్శారాములు, యాస శ్రీనివాస్, మేకల వికాస్‌యాదవ్, భూక్యాతిరుపతి నాయక్, మాటూరి రాజ్‌గోపాల్ పాల్గోన్నారు.